# మీ ఆరోగ్యానికి 'చిరు' సాయం

## ఆకట్టుకున్న చిరుధాన్యాల ఆహారోత్పత్తుల ప్రదర్శన



ఆహారోత్పత్తులను ఆసక్తిగా తిలకిస్తున్న అతిథులు

**రాజేంద్రనగర్, న్యూస్‌టుడే:** జాతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ(ఐఐఎంఆర్) మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థ ఆవరణలో ఏర్పాటు చేసిన చిరుధాన్యాల ఆహార ఉత్పత్తుల ప్రదర్శన ఆకట్టుకుంది. చిరుధాన్యాలతో వివిధ రకాల ఆహార ఉత్పత్తుల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. మధుమేహంతో బాధపడే వారు తినడానికి వీలుగా బిస్కెట్లు, పాప్‌కార్న్, సేమియా తదితర రకాల పదార్థాలను తయారు చేసి ప్రదర్శనకు పెట్టారు. ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర వ్యవసాయ, సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి డాక్టర్ అశోక్ దల్వాయి మాట్లాడుతూ... వాతావరణ మార్పుల నేపథ్యంలో వాటిని తట్టుకొనే కొత్తరకాల వంగడాలను సృష్టించడంపై శాస్త్రవేత్తలు దృష్టి సారించాలని అన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి సి.పార్థసారథి, డాక్టర్ విలాస్ ఏతొనాపి, ఉపకులపతి డాక్టర్ ప్రవీణ్‌రావు, డాక్టర్ ఉషారాణి, శాస్త్రవేత్త డాక్టర్ దయాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.